సోమవారం 03-6-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 353, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616

email: mundadugu111@gmail.com



**తీహార్ జైలుకు వెళ్లిన కేజ్రీవాల్**

వివరాలు 2లో




**ప్రపంచంలోనే ఫేమస్ యూట్యూబ్ ఛానల్ మిస్టర్‌బీస్ట్**

వివరాలు 3లో



**అధిక ఉప్పుతో అనారోగ్య సమస్యలు**

వివరాలు 5లో

# పెత్తనాన్ని ప్రశ్నించడం ప్రజల తత్వం

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఎం
- జయ జయహే తెలంగాణ గీతం విడుదల
- తెలంగాణను 3 జోన్లుగా విభజిస్తూ ప్రకటన



**ముందడుగు హైదరాబాద్:**

ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం రాష్ట్ర ప్రజల తత్వమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జీవనశైలి స్వేచ్ఛ అని.. ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించరని తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.


సంక్షేమం ముసుగులో చెరబట్టాలని చూస్తే ఇక్కడి సమాజం సహించదన్నారు. కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య గోడలు బద్దలు కొట్టామని వివరించారు. ఇందిరా పార్కులో ధర్నాలకు అనుమతినిచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామన్నారు. తెలంగాణ కలను సాకారం చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ఈ సందర్భంగా సీఎం రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. మిగతా 2లో

## తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని నెరవేరుస్తాం

### రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో సోనియా వీడియో

**ముందడుగు తెలంగాణ:**

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఈ వీడియోను ప్రదర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు వీడియో సందేశాన్ని సోనియా విడుదల చేశారు. మిగతా 2లో



## తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి

- తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నాం
- శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రపతి, ప్రధాని మోడీ

**ముందడుగు ఢిల్లీ:**

తెలంగాణలో గొప్ప వారసత్వం, భిన్న సంస్కృతులు కనిపిస్తాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఆమె ఎక్స్(ట్విటర్) వేదికగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐటీ సేవల్లో రాష్ట్రం గుర్తింపు పొందిందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని ఆమె మిగతా 2లో



## ఎగ్జిట్ పోల్స్ కావు.. మోడీ మీడియా పోల్స్

- ఇండియా కూటమి 295 సీట్లు సాధిస్తుంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**ముందడుగు ఢిల్లీ:**

ఇవి ఎగ్జిట్ పోల్స్ కావని..మోడీ మీడియా పోల్స్ అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి రికార్డు స్థాయిలో 3వసారి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత పార్టీ కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై చర్చించడానికి ఇండియా కూటమి నేతలు శనివారం సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి 295 సీట్లు సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. కాగా శనివారం విడుదలైన వివిధ



సంస్థల ఎగ్జిట్ పోల్స్ కేంద్రంలో ఎన్డీఏ కూటమి తిరిగి అధికారంలోకి వస్తుందని తేల్చాయి. ఇండియా కూటమి ప్రతిపక్ష హోదాతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందని చెప్పాయి.



**మంచి ఆరోగ్యానికి ఔషధం.. వేరుశెనగలు**

వివరాలు 4లో

ముందడుగు
సోమవారం, 03-6-2024, హైదరాబాద్

## పెత్తనాన్ని ప్రశ్నించడం ప్రజల తత్వం

మొదటిపేజీ తరువాయి

అంతకుముందు జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను సీఎం రేవంత్ విడుదల చేశారు. తెలంగాణ డ్రీమ్ 2050 మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామని చెప్పారు.

''తెలంగాణ వచ్చి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా ఉండాలని అనుకున్నాం. ఇప్పుడు రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటిస్తున్నాం. జాతి చరిత్రకు అద్దంపట్టేదే రాష్ట్ర చిహ్నం. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది అందులోనే. సూచనలకు అనుగుణంగా నూతన చిహ్నాన్ని రూపొందిస్తున్నాం. ప్రజల ఆకాంక్షల మేరకు టీఎస్‌ను.. టీజీగా మార్చాం. సగటు గ్రామీణ మహిళా రూపమే తెలంగాణ తల్లి రూపంగా ఉండాలి'' అని రేవంత్ అన్నారు.

### మూడు జోన్లుగా తెలంగాణ

తెలంగాణను 3 జోన్లుగా విభజన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని తెలిపారు. త్వరితగతిన రీజినల్ రింగు రోడ్డు పూర్తిచేస్తామన్నారు.

# తీహార్ జైలుకు వెళ్లిన కేజ్రీవాల్

## ముగిసిన మధ్యంతర బెయిల్ గడువు ● రాజ్ ఘాట్ వద్ద కేజ్రీవాల్ నివాళులు

**ముందడుగు ఢిల్లీ:**

లిక్కర్ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ మళ్లీ తీహార్‌కు జైలుకు వెళ్లారు. అయితే జైలుకు వెళ్లే ముందు రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్ముడికి ఘన నివాళి అర్పించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు ముగియడంతో ఆయన తిరిగి జైలుకు వెళ్లారు. ఈ క్రమంలో తన మంత్రి వర్గం కూడా రాజ్ ఘాట్ వరకు వచ్చి కేజ్రీవాల్‌తోపాటు నివాళులు అర్పించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మూడు వారాల పాటు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు ముగియడంతో తిరిగి ఆయన జూన్ 2న మధ్యాహ్నం 3 గంటలకు జైలుకు వెళ్లారు. మార్చి 21వ తేదీన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అయితే ఆరోగ్య పరీక్షలు చేయించుకునేందుకు మరో వారం రోజులు మధ్యంతర బెయిల్ గడువు పెంచాలని కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు సుప్రీంకోర్టు విముఖత చూపించింది. స్థానిక కోర్టులను ఆశ్రయించాలని రిజిస్ట్రార్ కోరారు. వెంటనే.. రౌస్ అవెన్యూ కోర్టులో మధ్యంతర, సాధారణ బెయిల్ ఇవ్వాలని రెండు పిటిషన్లు దాఖలు చేశారు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్. కేజ్రీవాల్ పిటిషన్లను స్వీకరించిన సీబీఐ ప్రత్యేక కోర్టు వాదనలు విన్న తరువాత ఉత్తర్వులు వాయిదా వేసింది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులు జూన్ 5కి వాయిదా పడింది. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా నడుచుకుంటామని కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటించారు.



## తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని నెరవేరుస్తాం

మొదటిపేజీ తరువాయి

''తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వప్నాన్ని నెరవేరుస్తామని 2004లో కరీంగనర్ సభలో హామీ ఇచ్చాం. గడచిన పదేళ్లుగా ప్రజలు మా పార్టీ పట్ల అత్యంత ప్రేమ, అభిమానాలు చూపారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా మా పార్టీ పనిచేస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తాం'' అని సోనియా గాంధీ తెలిపారు.

## తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి

మొదటిపేజీ తరువాయి

ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధికి తెలంగాణ అందించిన సహకారం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. గొప్ప చరిత్ర, విశిష్ట సంస్కృతి ఈ రాష్ట్ర ప్రత్యేకతలని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నట్లు నరేంద్ర మోడీ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు.

## స్కై ఫౌండేషన్ ప్రత్యేక అన్నదానం




**ముందడుగు హైదరాబాద్:**

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో నిరాశ్రయులు, అనాథలు, సంచారజాతుల వారికీ ప్రత్యేక అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకోని ప్రత్యేక శ్రద్ధ వహించి దయనీయ స్థితులలో జీవిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు ఆశ్రయం కలిపించి నూతన జీవితామార్గాన్ని అందించి అనాథలు, బిచ్చగాళ్ల రహిత హైదరాబాద్ గా మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యేక అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు అఖిల్, నరేష్, చిన్నారి రోషిణి తదితరులు పాల్గొన్నారు.

# అదానీకి కొత్తగా రూ.84,064 కోట్ల సంపద

- ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా అదానీ
- ముకేశ్ అంబానీని ఆయన వెనక్కి నెట్టిన వైనం

**ముందడుగు జాతీయం:**



ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ నిలిచారు. ఇప్పటి వరకు ఆ స్థానంలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీని ఆయన వెనక్కి నెట్టారు. ఇటీవల అదానీ కంపెనీల షేర్లు గణనీయంగా పుంజుకోవటం అందుకు దోహదం చేసింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ సూచీ ప్రకారం.. 111 బిలియన్ డాలర్లతో అదానీ ప్రపంచ సంపన్నుల జాబితాలో 11వ స్థానంలో ఉన్నారు. అంబానీ 109 బిలియన్ డాలర్లతో 12 స్థానంలో కొనసాగుతున్నారు. అదానీ షేర్లపై అమెరికా బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ ఇటీవల సానుకూల రేటింగ్ ఇచ్చింది. దీంతో శుక్రవారం ఆయా కంపెనీల షేర్లు గరిష్ఠంగా 14 శాతం వరకు దూసుకెళ్లాయి. కొత్తగా రూ.84,064 కోట్ల సంపద వచ్చి చేరింది. అదానీ గ్రూప్‌లోని 10 నమోదిత సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.17.51 లక్షల కోట్లు దాటింది. వచ్చే దశాబ్దకాలంలో 90 బిలియన్ డాలర్లతో వ్యాపార విస్తరణను చేపట్టనున్నట్లు ఈ గ్రూప్ ప్రకటించిన విషయం తెలిసిందే. గౌతమ్ అదానీ 2022లోనూ ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా నిలిచారు. 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ నివేదికతో ఆయన సంపద భారీగా ఆవిరైన విషయం తెలిసిందే. అనేక దిద్దుబాటు చర్యల ఫలితంగా కంపెనీల షేర్లు మళ్లీ పుంజుకున్నాయి. 2024లో ఇప్పటి వరకు అదానీ సంపద 26.8 బిలియన్ డాలర్లు ఎగబాకింది. అదే సమయంలో అంబానీ సంపద 12.7 బిలియన్ డాలర్లు పెరిగింది. 2014లో ఐదు బిలియన్ డాలర్ల సంపద ఉన్న అదానీ గత పదేళ్లలో 111 బిలియన్ డాలర్లకు ఎగబాకారు. 2022 సెప్టెంబరులో స్వల్ప కాలం పాటు ప్రపంచంలోనే రెండో అత్యంత ధనవంతుడిగానూ నిలిచారు.

# 39 ఏళ్లలో తొలిసారి ఓడిపోయిన సీఎం

- రెండు స్థానాల్లోనూ ఓటమిపాలైన చామ్లింగ్
- 1985 నుంచి వరుసగా ఎనిమిదిసార్లు గెలుపు
- ప్రతిపక్ష సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్‌కు ఘోర పరాభవం

**ముందడుగు సిక్కిం:**



2019 వరకు అప్రతిహతంగా 25 ఏళ్ల పాటు సిక్కిం రాష్ట్రాన్ని పాలించిన సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్‌కు ఘోర పరాభవం ఎదురైంది. ఈ పార్టీ ప్రస్తుతం 32 స్థానాల్లో కేవలం ఒక్క సీటుకే పరిమితమైంది. 2019తో పోలిస్తే ఏకంగా 14 సీట్లు కోల్పోవడం గమనార్హం. పార్టీ అధినేత, దేశంలోనే సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ సైతం పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ ఓటమిని మూటగట్టుకున్నారు.

1985 నుంచి వరుసగా ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వచ్చిన ఆయన తొలిసారి పరాజయం పాలయ్యారు. 1994 2019 వరకు అయిదుసార్లు సీఎంగా పనిచేసిన పవన్ చామ్లింగ్.. ఈ ఎన్నికల్లో పాక్లోక్ కామ్రాంగ్, నామ్చేబంగ్ అసెంబ్లీ స్థానాల నుంచి పోటీకి దిగారు. అయితే, పాక్లోక్ కామ్రాంగ్‌లో ఎస్‌కేఎం అభ్యర్థి భోజ్‌రాజ్ రాయ్ చేతిలో 3 వేల ఓట్ల తేడాతో, నామ్చేబంగ్‌లోనూ అదే పార్టీకి చెందిన రాజుబసంత్ చేతిలో 2256 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. సిక్కిం శాసనసభలో చామ్లింగ్ అడుగు పెట్టకపోవడం 39 ఏళ్లలో ఇదే తొలిసారి. ఈ ఎన్నికల్లో అధికార 'సిక్కిం క్రాంతి కారీ మోర్చా' ప్రభంజనం సృష్టించి ఏకంగా 31 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. 2019లో 'ఎస్‌కేఎం'కు 17 సీట్లు రాగా.. ఈసారి మరో 14 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది.

ముందడుగు
సోమవారం, 03-6-2024, హైదరాబాద్

# ఇక హైదరాబాద్ తెలంగాణదే

**ముగిసిన రెండు రాష్ట్రాల ఉమ్మడి రాజధాని • భవనాలన్నీ స్వాధీనం చేసుకోనున్న ప్రభుత్వం**

**ముందడుగు తెలంగాణ:**




రెండు రాష్ట్రాలకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పదేళ్లపాటు పని చేసింది. ఆ పదేళ్లు నిన్నటితో ముగిశాయి. ఇక నుంచి తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ మనదే కానుంది. దీంతో ఎలాంటి విభజన సమస్యలు లేని హైదరాబాద్ లోని భవనాలన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. పదేళ్లు ఉమ్మడి రాజధాని ప్రకటించినా ఏపీ ప్రభుత్వం మాత్రం 201617లోనే అక్కడికి షిఫ్ట్ అయింది. అయినప్పటికీ హైదరాబాద్ జూన్ 1, 2024 వరకు ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. హైదరాబాద్‌లో ఏపీ ప్రభుత్వానికి చెందిన ఆయా శాఖల పరిధిలో ఉన్న భవనాలన్నీ తెలంగాణకు చెందనున్నాయి.

కాగా, హైదరాబాద్ లోని కొన్ని భవనాలను ఇంకొంతకాలం కంటిన్యూ చేయాలని ఏపీ ప్రభుత్వం కోరినట్లు తెలిసింది. అయితే దీనిపై తెలంగాణ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. విభజన చట్టంలో చాలా అంశాలు పెండింగ్ లో ఉన్నందున పునర్విజన చట్టాన్ని సవరించి, ఇంకొంత కాలం టైమ్ ఇవ్వాలని ఏపీ కోరినట్లు సమాచారం. చరిత్ర చూసుకున్నట్లైతే ఒక్కప్పుడు తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంగా ఉండేది. హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17 భారత్ లో విలీనం అయింది. ఆ తర్వాత హైదరాబాద్ రాష్ట్రంగా ఉంది. 1956లో మద్రాస్ నుంచి విడిపోయిన ఏపీని తెలంగాణకు కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారు. ఈ కలయికను అప్పటి నుంచి తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తూ వస్తున్నారు. చివరకు తిరిగి స్వరాష్ట్రం సాధించుకున్నారు.

# ప్రపంచంలోనే ఫేమస్ యూట్యూబ్ ఛానల్ మిస్టర్‌బీస్ట్

## ఈ ఛానల్‌కు 26.6 కోట్లకు పైగా సబ్‌స్క్రైబర్లు

**ముందడుగు జాతీయం:**




ప్రపంచంలోనే ఫేమస్ యూట్యూబ్ ఛానల్ మిస్టర్‌బీస్ట్ నిలిచింది. భారత మ్యూజిక్ కంపెనీ 'టీసిరీస్'ను వెనక్కి నెట్టి ఈ ఘనత సాధించింది. ఈ విషయాన్ని మిస్టర్‌బీస్ట్ ఛానల్‌ను నిర్వహిస్తున్న అమెరికాకు చెందిన జేమ్స్ స్టీఫెన్ డోనాల్డ్‌సన్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మిస్టర్‌బీస్ట్‌కు 26.6 కోట్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. టీసిరీస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య దానికంటే 1,608 తక్కువ. ఈ సంఖ్యలను పోలుస్తూ మిస్టర్‌బీస్ట్ ఎక్స్‌లో చేసిన పోస్ట్‌కు కొన్ని గంటల వ్యవధిలోనే 12 మిలియన్ల వ్యూస్, 10 వేల లైక్‌లు రావడం గమనార్హం. బిలియనీర్ ఎలాన్ మస్క్ సైతం ఆయన్ని అభినందిస్తూ పోస్ట్ చేశారు. 2024 ఏప్రిల్‌లో మిస్టర్‌బీస్ట్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 25 కోట్లు దాటింది. దీంతో యూట్యూబ్‌లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఛానల్‌గా నిలిచింది.

2019 నుంచి టీసిరీస్ అత్యధిక సబ్‌స్క్రైబర్లు ఉన్న ఛానల్‌గా కొనసాగింది. స్వీడన్‌కు చెందిన 'ప్యూడైపై'ను వెనక్కి నెట్టి ఆ స్థానాన్ని సొంతం చేసుకుంది. 2023లో ఓసారి ప్యూడైపైకు మిస్టర్‌బీస్ట్ మద్దతుగా నిలిచారు. తాజాగా టీసిరీస్‌ను ఆయన ఛానల్ దాటేయటంతో ప్యూడైపై ప్రతీకారం తాను తీర్చుకున్నానంటూ పోస్ట్ చేశారు. 2023లో అత్యధికంగా డబ్బు సంపాదించిన యూట్యూబ్ ఛానల్‌గా మిస్టర్‌బీస్ట్ నిలిచింది. సాహసాలూ, వింత స్టంట్లూ చేస్తూ డోనాల్డ్‌సన్ నడుపుతున్న ఈ ఛానల్ ఆదాయం దాదాపు రూ.680 కోట్లని అంచనా.

# 2030 నాటికి కోటి 20 లక్షల ఉద్యోగాలు పోతాయి

- దూసుకొస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్
- టెకీల భవిష్యత్ పై మొదలైన ఆందోళనలు

**ముందడుగు జాతీయం:**




ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో లేఆఫ్స్ గత మూడేండ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. కంపెనీలు నిర్వహణ, ఆర్థిక మాంద్యం, కొత్త టెక్నాలజీ.. ఇలా కారణాలు ఏమైనా..టెకీల్లో లేఆఫ్స్ భయం వెంటాడుతూనే ఉంది. ఇటీవల కంపెనీలు వరుసగా ఉద్యోగుల తొలగింపులు చేపడుతుండటం, దీనికి తోడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంతో రానున్న రోజుల్లో భారీగా ఉద్యోగాలు ఉద్యోగాల తొలగింపులు జరుగుతాయని కొన్ని సర్వేలు కూడా చెపుతుండటంతో టెకీల భవిష్యత్ పై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాబోయే దశాబ్దంలో జాబ్ మార్కెట్ లో గణనీయమైన ప్రభావం చూపనుంది. ఇటీవల మేకిన్స్ అనే సంస్థ నివేదిక ప్రకారం.. 2030నాటికి దాదాపు 12 మిలియన్లు అంటే కోటి 20 లక్షల ఉద్యోగాలు పోతాయట. అయితే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కొన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయట. 30 శాతం పనులు ఏఐ టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా ఉంటాయి. ముఖ్యంగా హెల్త్ కేర్, ( సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ ) రంగాల్లో ఈ అభివృద్ధి జరుగుతుందట. అడ్మినిస్ట్రేషన్ హెల్ప్, కస్టమర్ సర్వీస్, సేల్స్, ఫుడ్ సర్వీస్, ప్రొడక్ట్, మ్యాన్యుఫాక్చరింగ్ లో రంగాల్లో ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని నివేదికలు చెపుతున్నాయి.

# ఎండల వల్ల 60 మందికిపైగా మృతి

## ఎండల వల్ల 60 మందికిపైగా మృతి

**ముందడుగు ఉత్తరప్రదేశ్:**



భానుడి భగభగలకు ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. ఎండలకు తట్టుకోలేక జనం అల్లాడిపోతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో జనం పిట్టల్లా రాలిపోతున్నారు. వడదెబ్బ బారినపడి మరణిస్తున్నారు. దీంతో పోస్ట్‌మార్టం కోసం వచ్చే మృతదేహాలతో మార్చురీలు నిండిపోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గత రెండు రోజుల్లో ఎండల వల్ల 60 మందికి పైగా మరణించారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పోస్ట్‌మార్టం గది మృతదేహాలతో నిండిపోయింది. ఈ నేపథ్యంలో కొన్ని మృతదేహాలను ఆ గది బయట ఉంచారు.

శుక్రవారం మృతదేహాలకు పోస్ట్‌మార్టం చేసే ఇద్దరు డాక్టర్లు కూడా ఎండకు తాళలేక సొమ్మసిల్లిపడిపోయారు. కొందరు బంధువులు కూడా ఇబ్బందులు పడ్డారు. అయితే వడదెబ్బ వల్ల పేరుకుపోతున్న మృతదేహాల అంశంపై జిల్లా అధికారులు స్పందించారు. తగిన చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. మరోవైపు మృతదేహాల్లో సగానికిపైగా గుర్తు తెలియని వ్యక్తులవని పోలీసులు తెలిపారు. దీంతో మృతులను గుర్తించడం కష్టం మారిందన్నారు.

ముందడుగు
సోమవారం, 03-6-2024, హైదరాబాద్

# పాముకాటుకు, ముల్లుకు తేడా తెలియని వైద్యులు

- వైద్య సిబ్బందికి శతకోటి వందనాలు అంటూ ఫ్లెక్సీ
- వైద్యుల నిర్లక్ష్యంతో చిన్నారి ప్రాణం బలి

**ముందడుగు శ్రీకాకుళం:**




ముల్లుకు, పాము కాటుకు తేడా తెలియని వైద్యులు ఓ చిన్నారి మరణానికి కారకులయ్యారు. అల్లారుముద్దుగా పెంచుకున్న చిన్నారి వైద్యుల నిర్లక్ష్యం వల్ల కళ్లముందే ప్రాణాలు పోగొట్టుకోవడంతో ఫ్లెక్సీతో వినూత్నంగా తల్లిదండ్రులు నిరసన తెలిపారు. ఈ ఘటన శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో చోటు చేసుకుంది.

శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రావివలస పంచాయతీ చిన్ననారాయణపురం గ్రామానికి చెందిన దాసరి సాయి వినీత్ (12) అనే బాలుడు క్రికెట్ ఆడుతుండగా పాము కాటుకు గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే వినీత్‌ను టెక్కలి జిల్లా ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అక్కడి వైద్యులు బాలుడి కాలికి ఉన్న గాయాలను చూసి ముల్లు గుచ్చుకుందని భావించారు. దీంతో వైద్యులు దాదాపు రెండు గంటల పాటు సమయం వృథా చేశారు. తీరా పరిస్థితి విషమించాక బాలుడిని శ్రీకాకుళం ఆసుపత్రికి తీసుకువెళ్లాలని అక్కడి వైద్యులు సూచించారు. సమయం మించి పోవడంతో శ్రీకాకుళం ఆస్పత్రికి తీసుకువెళ్తుండగా బాలుడు మార్గమధ్యలోనే మృతి చెందాడు. ఏం జరిగిందో తెలుసుకునేలోపే తమ బిడ్డ ప్రాణాలు వదలడంతో బాలుడి తల్లిదండ్రులు దాసరి మురళి, నిరోషా గుండెలు బాదుకుంటూ రోధించారు.

# రియల్ ఎస్టేట్ రంగంలోనే కొత్త ఒరవడి

## మొబైల్ అప్లికేషన్ ప్రారంభించిన ఫ్రాక్స్ పేస్

**ముందడుగు హైదరాబాద్:**



రియల్ ఎస్టేట్ రంగంలో ఒక విప్లవాత్మక మార్పుకు ఫ్రాక్స్‌పేస్ శ్రీకారం చుట్టింది. అదివారం అత్యాధునిక మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని టిహబ్, రియల్ ఎస్టేట్ యాజమాన్యం యొక్క యాక్సెసిబిలిటీ మరియు స్తోమతలో విప్లవాత్మక మార్పులు చేయడంలో ఒక ముఖ్యమైన దశగా గుర్తించబడింది. ఫ్రాక్స్పేస్ మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నత్ రెడ్డి నేతృత్వంలో ఫ్రాక్స్పేస్ యాప్‌ను ప్రారంభించారు. ప్రీమియం ప్రాపర్టీల స్లైస్‌ను సొంతం చేసుకోవాలనే వారి కలలను నెరవేర్చడమే లక్ష్యంగా ఈ వినూత్న వెంచర్ ప్రారంభించినట్లు తెలిపారు. "ఫ్రాక్స్పేస్ యొక్క యాప్ ప్రారంభం రియల్ ఎస్టేట్ యాజమాన్యాన్ని ప్రజాస్వామ్యీకరించడానికి ఒక సాహసోపేతమైన అడుగును సూచిస్తుంది. ఇది పారదర్శకత మరియు ఆవిష్కరణల యొక్క అత్యున్నత ప్రమాణాలను సమర్థిస్తూ విస్తృత ప్రేక్షకులకు అందుబాటులో ఉంటుంది" అని ఫ్రాక్స్‌పేస్ మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నత్ రెడ్డి అన్నారు. "ఈ ప్రయాణాన్ని ప్రారంభించేందుకు మేము సంతోషిస్తున్నాము, ఇక్కడ ప్రతి ఒక్కరూ వారి కలల ఆస్తిలో కొంత భాగాన్ని, ఒక సమయంలో ఒక భాగాన్ని కలిగి ఉంటారు."

# మంచి ఆరోగ్యానికి ఔషధం.. వేరుశెనగలు

- సహజ సిద్ధంగా లభించే అనేక పోషకాలు
- శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు



**ముందడుగు ప్రత్యేకం:**

వేరుశనగ గింజల్లో సహజ సిద్ధంగా అనేక పోషకాలు లభిస్తాయి. పనిలేకుండా ఖాళీగా ఉన్న సమయంలో టైం పాస్ కోసం చాలా మంది రుచికరమైన వేరుశనగ గింజలను తినడానికి ఇష్టపడతారు. వేరుశనగ గింజల్లో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్లు ,B విటమిన్లు , విటమిన్ E వంటి ఖనిజాలు ఉంటాయి. రోజూ వేరుశెనగ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వీటి వల్ల ఆరోగ్యానికి మేలు కలగటమే కాకుండా రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వేరుశెనగలతో ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా ఉడికించిన వేరుశెనగలను తినడం వల్ల జీర్ణ సమస్యలను దూరం చేసుకోవచ్చు. వేరుశెనగల్లో ఉండే విటమిన్లు, ఖనిజాలు శరీరానికి అనేక రకాలుగా పనిచేస్తాయి.

### జ్ఞాపక శక్తి :

వేరుశెనగలను ఉడకబెట్టి తినడం వల్ల జ్ఞాపక శక్తి మెరుగవుతుంది. ఎందుకంటే వేరుశెనగల్లో ఉండే విటమిన్ ఈ కారణంగా జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చు.

### ఒత్తిడి తగ్గిస్తోంది :

ఇటీవలి కాలంలో మానసిక సమస్యలకు గురవుతున్న వారి సంఖ్య అధికంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, వేరుశెనగ తినడం వల్ల సమస్యలను తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే ట్రిప్టోఫాన్ సెరోటోనిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది డిప్రెషన్‌ను ఎదుర్కోవటానికి సహాయపడుతుంది.

### కంటి చూపును మెరుగు :

కళ్ళు బలహీనంగా మారకుండా ఉండాలంటే వేరుశెనగ గింజలను ఆహారంలో భాగంగా చేసుకోవటం మంచిది. ఇందులో ఉండే జింక్ శరీరం విటమిన్ ఎను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. రేచీకటి రాకుండా చేయటంలో సహాయపడుతుంది.

### ఊబకాయం :

ఉడకబెట్టిన వేరుశెనగల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సేపు ఆకలి కాకుండా చేస్తాయి. దీంతో కడుపు ఎక్కువ సమయం పాటు నిండుగా ఉండి బరువు తగ్గించేందుకు చాలా బాగా తోడ్పడుతాయి.

### కొలెస్ట్రాల్‌ను నియంత్రణ :

వేరుశెనగల్లో పాలీఅన్‌శాచురేటెడ్, మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు సహాయపడతాయి.

### దృఢంగా ఎముకలు:

ఎముకలను బలోపేతం చేయాలనుకుంటే, వేరుశెనగ గింజలను తీసుకోవాలి. వీటిలో మాంగనీస్ మరియు ఫాస్ఫరస్ సమృద్ధిగా ఉండటం వల్ల, వేరుశెనగ ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

### ప్రోటీన్ కు మంచి మూలం :

శాఖాహారులు ప్రోటీన్ పొందాలనుకుంటే వేరుశనగ గింజలు మంచి ఎంపిక. ఒక పిడికెడు వేరుశెనగలో 7.3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది.

### గుండె ఆరోగ్యానికి మేలు :

వేరుశెనగలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వేరుశెనగ తినడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. దీర్ఘకాలంలో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ముందడుగు
సోమవారం,
03-6-2024,
హైదరాబాద్

# అధిక ఉప్పుతో అనారోగ్య సమస్యలు

- ఉప్పు ఎక్కువగా తినడం వల్ల రక్తపోటు
- రక్తపోటు గుండె జబ్బులకు దారితీసే అవకాశం
- ఉప్పు వినియోగంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక

**ముందడుగు ప్రత్యేకం:**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉప్పు గురించి ముఖ్యమైన సమాచారాన్ని అందించింది. ఉప్పు ఎక్కువగా తినే వారికి అనేక ఆనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బులకు సంబంధించిన వ్యాధులు పెరుగుతున్నందున ఒక ముఖ్యమైన హెచ్చరికను జారీ చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ఐరోపాలో ప్రతిరోజూ కనీసం 10,000 మంది గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని తెలిపింది. అంటే ఏటా 40 లక్షల మంది గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు. యూరప్‌లోని మొత్తం మరణాలలో 40 శాతం గుండె జబ్బుల కారణంగానే సంభవిస్తున్నాయి.



### ఉప్పు తినడం ప్రమాదకరం

**30 నుండి 69 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు పశ్చిమ ఐరోపాలో కంటే తూర్పు ఐరోపా, మధ్య ఆసియాలో గుండె జబ్బులతో చనిపోయే అవకాశం ఐదు శాతం ఎక్కువ. ఉప్పు తినడం ఎంత ప్రమాదకరమో స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ గణాంకాలు ఐరోపాకు చెందినవే అయినప్పటికీ, ఏ దేశంలోనైనా ఎవరైనా ఉప్పు ఎక్కువగా తీసుకుంటే, అతను గుండె జబ్బులను ఎదుర్కోవలసి ఉంటుంది. అందువల్ల ఉప్పును మితంగా తినాలని ఆరోగ్య సంస్థ కూడా చెబుతోంది.**

### చనిపోయినవారిలో మగవారే ఎక్కువ

**ఉప్పు ఎక్కువగా తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె జబ్బులకు దారి తీస్తుంది. గుండెపోటు రావచ్చని ఆరోగ్య సంస్థ చెబుతోంది. ప్రపంచంలోనే అత్యధిక రక్తపోటు రోగులు యూరప్‌లో ఉన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గుండె జబ్బుల వల్ల మహిళల కంటే పురుషులే ఎక్కువగా మరణిస్తున్నారు. ఈ నిష్పత్తి 2.5.**

### 9 లక్షల మరణాలను నివారించవచ్చు

ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ మరణం సంభవిస్తుంది. ఉప్పు తీసుకోవడం తగ్గించడం ఈ సంఖ్యను తగ్గించవచ్చు. ఉప్పు తీసుకోవడం కనీసం 25 శాతం తగ్గించాలి. అలా జరిగితే 2030 నాటికి 9 లక్షల మరణాలను అరికట్టవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ యూరోపియన్ డైరెక్టర్ హన్స్ క్లూగే తెలిపారు.

### ఒక టీ స్పూన్ ఉప్పు సరిపోతుంది

ఐరోపాలో 3079 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ముగ్గురిలో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారు. ప్రధాన కారణం ఉప్పు. ఐరోపాలో 53 దేశాలలో 51 దేశాలు రోజువారీ ఉప్పును 5 గ్రాముల కంటే ఎక్కువగా తీసుకుంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 5 గ్రాముల ఉప్పు లేదా అంతకంటే తక్కువ తినాలని సిఫార్సు చేస్తోంది. అంటే, ఒక టీస్పూన్ లేదా అంతకంటే తక్కువ ఉప్పు తీసుకోవడం మంచిది. కానీ ఐరోపాలో దీనిని విస్మరించారు. యూరోపియన్లు ఉప్పు ఎక్కువగా ఉండే ప్రాసెస్డ్ ఫుడ్స్, స్నాక్స్ తినడానికి ఇష్టపడతారు. అందుకని ఈ ఆహారాలు తినడం మానుకోవాలని అంటారు.

# తొలి ఓలెడ్ పెన్ డిస్ ప్లే వాకోమ్ మూవింక్ ప్రారంభం

**హైదరాబాద్:**

డిజిటల్ పెన్ మరియు ఇంక్ సొల్యూషన్స్ యొక్క ప్రముఖ ఆవిష్కర్త వాకోమ్ తన మొట్టమొదటి ఓలెడ్ పెన్ డిస్ ప్లే.. వాకోమ్ మూవింక్ ను నేడు లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. సృజనాత్మకత గల వృత్తి నిపుణులు, డిజిటల్ ఆర్టిస్టులు మరియు డిజైన్ స్టూడెంట్ల అవసరాలకు అనుగుణంగా ఓలెడ్ పెన్ ను రూపొందించినట్లు పేర్కొంది. వాకోమ్ ప్రో పెన్ 3 అందించే ప్రొఫెషనల్ పెన్ అనుభవంతోపాటు అద్భుతమైన 13.3” అంగుళాల పూర్తి హెచ్ డి ఓలెడ్డిస్ ప్లేతో సూపర్ స్లిమ్ గా కనబడే, అల్ట్రా లైట్, పోర్టబుల్ పరికరమైన వాకోమ్ మూవింక్ సరికొత్త ఉత్పత్తి కేటగిరిలో అందుబాటులో ఉండే ధరకే దొరుకుతుంది.



“వాకొమ్ అద్భుతమైన తన కొత్త ఉత్పత్తిని లాంచ్ చేయడం ద్వారా డిస్ ప్లే టెక్నాలజీ రంగం యొక్క భావితరంలోకి అడుగుపెట్టింది. అద్భుతమైన 13.3” అంగుళాల, పూర్తిస్థాయి హెడ్ ఓలెడ్ డిస్ ప్లేతో సూపర్ స్లిమ్ గా ఉండే, అల్ట్రాలైట్, దృఢమైన వాకోమ్ మూవింక్.. డ్రాయింగ్ మరియు ఇంకింగ్ ను తన మూవింగ్ మరియు పోర్టబులిటితో ఏకం చేస్తుంది. పనితీరులో ఏమాత్రం రాజీ పడకుండా కచ్చితత్వంతో పనిచేస్తుంది” అని వాకోమ్ ఇండియా డైరెక్టర్ రాజీవ్ మాలిక్ అన్నారు.

# ప్రెగా న్యూస్ బ్రాండ్ అంబాసిడర్‌గా కాజల్ అగర్వాల్

**హైదరాబాద్:**

భారతదేశంలో 85 శాతం మార్కెట్ వాటా కల్గి ఉన్న మ్యాన్‌కైండ్ ఫార్మా హౌస్ కు చెందిన అగ్రగామి ప్రెగ్నెన్సీ డిటెక్షన్ కార్డ్ (గర్భధారణ పరీక్ష కార్డ్) ప్రెగా న్యూస్, దక్షిణాది మార్కెట్ కోసం ప్రముఖ నటి కాజల్ అగర్వాల్‌తో తన నిపుణులైన గర్భధారణ సంరక్షణ పరిష్కార భాగస్వామిని ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, తల్లి మరియు బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటంలో ముందస్తు గర్భధారణ గుర్తింపు యొక్క కీలక పాత్రను పోషిస్తుంది అని తెలిపింది.




మాన్‌కైండ్ ఫార్మా సేల్స్, మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ జాయ్ ఛటర్జీ మాట్లాడుతూ, “గర్భం యొక్క వివిధ దశలకు అవసరమైన ఉత్పత్తులను అందించడం ద్వారా ఈ విభాగంలో సముచిత స్థానాన్ని ఏర్పరచుకున్నందుకు మేము గర్విస్తున్నాము. గర్భాధారణపై సరి అయిన అవగాహన పెంచడానికి, మేము మా బ్రాండ్ అంబాసిడర్ కాజల్ అగర్వాల్‌తో భాగస్వామ్యం చేసాము. ఆమె ప్రభావం ద్వారా, మేము ఈ ప్రాంతంలోని కాబోయే మాతృమూర్తులను చేరుకోవడం మరియు వారికి మెరుగైన సేవలందించడం లక్ష్యంగా పెట్టుకున్నాము”.